
# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



సోమవారం 07 జూలై 2025


## కేసుల పరిష్కారంలో కడప జిల్లాకు ఫస్ట్ ర్యాంక్

**రాజంపేట, జూలై6 ప్రభాతవార్త**

జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారంలో రాష్ట్రస్థాయిలో ఉమ్మడి కడప జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది.జాతీయ లోక్ అదాలత్ లో 23,284 కేసులు పరిష్కారం అయ్యాయి. 34 కోట్ల 53 లక్షల 61,148 మొత్తము కక్షిదారులకు చెల్లించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా జిల్లా వ్యాప్తంగా 24 బెంచీలు ఏర్పాటు చేశారు.జాతీయ లోక్ అదాలత్ లో జిల్లావ్యాప్తంగా క్రిమినల్ 22700 కేసులు, 213 సివిల్ కేసులు ,371 ఫ్రీ లిటిగేషన్ కేసులు పరిష్కారము అయ్యాయి.కడప లో 4482 కేసులు, పొద్దుటూరు లో 2556 కేసులు, రాజంపేట లో 223 కేసులు, రాయచోటి లో 906 కేసులు, బద్వేల్ లో 3652 కేసులు, మైదుకూరు కోర్ట్ లో 1329 కేసులు, జమ్మలమడుగు లో 3696 కేసులు, సిద్ధవటం లో 461 కేసులు, రైల్వేకోడూరులో 482 కేసులు, పులివెందులలో 1656 కేసులు, నందలూరు లో 909 కేసులు, లక్కిరెడ్డిపల్లి లో 2100 కేసులు, కమలాపురం లో 832 కేసులు జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కారమయ్యాయి.జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి తోడ్పడిన న్యాయవాదులకు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, చిట్ ఫండ్ ప్రతినిధులకు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు, మున్సిపల్ , బిఎస్ఎన్ఎల్, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులకు, రవాణాశాఖ అధికారులకు, ఎక్సైజ్ అధికారులకు, రైల్వే శాఖ అధికారులకు,అగ్రికల్చరల్ అధికారులకు, మిగతా శాఖల అధికారులు అందరికీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు ఎస్.బాబా ఫక్రుద్దీన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

### రెవిన్యూ శాఖలో ఉండే అన్నిసమస్యలకు

# త్వరలోనే పరిష్కారాలు

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, జూలై, 06 ప్రభాతవార్త**



మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు మరియు ప్రజల ఇచ్చిన అర్జీలు స్వీకరించి, వారి సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గాలను సూచించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు ఎంతో దూరం నుంచి అధికారులపై నమ్మకంతో వస్తారని ఆ సమస్యలను మూలన పడేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సంబంధిత అధికారులకు తెలియజేస్తున్నారు అంతేకాకుండా ముఖ్యంగా పిజిఆర్‌స్‌లో వచ్చే సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆయనతోపాటు నాయకులు కార్యకర్తలు అభిమానులు విరివిగా పాల్గొన్నారు.





మాజీ ఎంపీపీ రాజారెడ్డి భౌతిక కాయనికి నివాళులార్పిస్తున్న మంత్రి మండిపల్లి

### జంతు ప్రేమికులు తప్పనిసరిగా

# యాంటీ రేబీస్ టీకాలు వేయించాలి





**కడప కలెక్టరేట్, జూలై, 06 ప్రభాతవార్త**

జంతు ప్రేమికులు తమ పెంపుడు శునకాలకు తప్పనిసరిగా యాంటీ రేబీస్ టీకాలు వేయించి జంతు సంక్రమిత వ్యాధులను నివారించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఉచిత రాబిస్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని స్థానిక పశుసంవర్ధక శాఖ పాలీ క్లినిక్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ముఖ్యఅతిథిగా హాజరై యాంటీ రేబిస్ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు, మనుషుల నుంచి జంతువులకు జూనోసిస్ (జంతు సంక్రమిత) వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. లూయీపాశ్చర్ శాస్త్రవేత్త మొదటిసారిగా 1885 జులై 6న కుక్క కాటుకు గురైన బాలుడికి రాబిస్ వ్యాధి రాకుండా టీకాను విజయవంతంగా కనుగొనడం జరిగిందన్నారు.దీంతో నాటి నుంచి రోజును జునోసిస్ డేగా జరుపుకొంటూ పెంపుడు శునకాలకు యాంటి రేబిస్ టీకాలు వేస్తున్నారన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఉచిత రేబిస్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. జిల్లాలో దాదాపు 17వేల డోసులు అందుబాటులో ఉన్నాయని పెంపుడు జంతువుల ప్రేమికులందరూ వ్యాక్సినేషన్ వేయించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారీగా మండలాల్లో గ్రామాల్లో పశు వైద్యశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత రేబిస్ టీకాలను వేస్తున్నట్లు తెలిపారు. పెంపుడు జంతువులు నేటి ప్రస్తుత కాలంలో కుటుంబాల్లో భాగాలుగా ఉన్నాయని వాటి సంరక్షణ తోపాటు వాటి నుంచి మనం కూడా సురక్షితంగా ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు. జంతు ప్రేమికులందరూ జంతు సంక్రమిత దినోత్సవాన్ని గుర్తుంచుకొని యాంటి రేబిస్ వ్యాక్సినేషన్ చేయించుకోవాలని కోరారు. జంతువుల మధ్య ఉండే పశు వైద్య డాక్టర్లు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా వ్యాక్సినేషన్ నిర్వహించాలని అన్నారు. అనంతరం ఈ నెల జులై 7 నుంచి జూలై 14 వరకు నిర్వహించే పశుగ్రాస వారోత్సవాల గోడపత్రులను పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జెడి శారదమ్మ, డిడి రంగస్వామి, ఇన్చార్జి డిడి శ్రీనివాసరెడ్డి,ఏడి డాక్టర్ సుబ్బరాయుడు, ఏడి డా. నేతాజీ, ఏడి డా.మాధవి, డా. సంధ్యారాణి, డా.చాంద్ బాషా, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాజీ సీఎం వైఎస్ జగన్ రాక

**పులివెందుల ,జూలై6, ప్రభాతవార్త:**



మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి రెండు రోజుల జిల్లా పర్యటనకు రానున్నారు. సోమవారం బెంగళూరు నుంచి హెలికాప్టర్ ద్వారా సాయంత్రం ఐదు గంటలకు పులివెందులకు చేరుకొని ఆ రోజు రాత్రి పులివెందులలో బస చేయనున్నారు. మంగళవారం ఉదయం 6.45 గంటలకు పులివెందులలోని తన స్వగృహం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 7.30గంటలకు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్దకు చేరుకుంటారు.దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా 8.15 గంటల వైయస్సార్ సమాధికి నివాళులర్పిస్తారు. అనంతరం రోడ్డు మార్గాన బయలుదేరి 8.45 గంటలకు పులివెందుల క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 3.30 వరకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో మమేకం కానున్నారు. అనంతరం బెంగళూరుకు బయలుదేరుతారని వ్యక్తిగత కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి తెలిపారు.

## 7, 8వ తేదీలలో ఇంచార్జ్ మంత్రి జిల్లాకు రాక

**కడప కలెక్టరేట్, జూలై, 06 ప్రభాతవార్త**

జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు జిల్లా వెనుకబడిన తరగతుల మరియు చేనేత మరియు జౌళి శాఖల మంత్రివర్యులు ఎస్ సవిత గారు ఈ నెల 7 మరియు 8వ తేదీలలో జిల్లా పర్యటనకు విచ్చేయు చున్నారని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 7వ తేదీ ఉ.7.00 గంటలకు కడప ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి పులివెందులకు బయలు దేరి ఉ.8.00 గంటలకు పులివెందుల టిడిపి పార్టీ ఆఫీస్ చేరుకొని పార్టీ ఆఫీస్ కార్యాలయం నందు ఉ. 8 నుండి 9 గంటల వరకు స్థానిక ప్రజాప్రతినిధులతో ఇంటరాక్షన్ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం లింగాల మండలానికి బయలుదేరి వెళ్లి ఉ.9:30 నుండి మ.1.00 గంటల వరకు సుపరిపాలనలో తొలి అడుగు( Door to Door awareness program) కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమానంతరం మధ్యాహ్నం ఒంటి గంటకి కడప ఆర్ అండ్ బి అతిథి గృహముకు బయలుదేరి మ.2.30 గంటలకు చేరుకుంటారు. విరామానంతరం మధ్యాహ్నం 2.55 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయమునకు చేరుకొని సా.4.00 గంటల వరకు పిజిఆర్ ఎస్ హాలు నందు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.సమావేశం ముగిసిన తర్వాత సా 4.00 గంటలకి కడప ఆర్ అండ్ బి అతిథి గృహము చేరుకొని సా.5.00 గంటల నుండి 6.30 గంటల వరకు కడప నగరం నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం ముగిసిన అనంతరం తిరిగి కడప ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌కు చేరుకొని స్థానిక ప్రజా ప్రతి నిధులతో సమావేశమై రాత్రికి బస చేస్తారని తెలిపారు. 8వ తేది ఉ.7:35 గంటలకు కడప ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి కమలాపురం నియోజకవర్గం చెన్నూరు మండలానికి ఉ.8 గంటలకు చేరుకొని, ఉ.9:35 గంటల వరకు చెన్నూరు గ్రామం నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమానంతరం ఉ.10 గంటలకు కడప జిల్లా కలెక్టర్ వారి కార్యాలయమునకు బయలుదేరి, అక్కడికి చేరుకొని ఉ.10:30 నుండి మ.3:30 వరకు పి జి ఆర్ ఎస్ హాలు నందు జిల్లా సమీక్షా సమావేశం నందు పాల్గొంటారని.అనంతరం మ.3.35 గంటలకు కడప ఆర్ అండ్ బి అతిథి గృహము నుండి బయలుదేరి సా.4.00 గంటలకు రోడ్డు మార్గాన గుంటూరులోని మంత్రి నివాసానికి బయలుదేరి వెళ్తారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అదృశ్యమైన విద్యార్థిని ఆచూకీ లభ్యం

**మదనపల్లెక్రైమ్, జూలై 6 ప్రభాతవార్త.**



అదృశ్యమైన విద్యార్థిని ఆచూకీ లాభ్యమైనట్లు తాలూకా ఎస్ఐ గాయత్రి తెలిపారు. శుక్రవారం ఫీజుల వేధింపులు ఎక్కువయ్యాయి, ఇక ఆ కాలేజ్‌లో చదువుకోవడం ఇష్టం లేదు.. నాకు చావే శరణ్యమంటూ సూసైడ్ నోట్ రాసి ఫార్మసీ కాలేజ్ విద్యార్థిని అదృశ్యమైన విషయం తెలిసిందే. విద్యార్థిని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన తాలూకా ఎస్ఐ గాయత్రి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తిరుమలలో ఉన్నట్లు గుర్తించి అక్కడి పోలీసుల సాయంతో గంటల వ్యవధిలో విద్యార్థినిని పట్టుకున్నారు. ఆదివారం విద్యార్థిని శ్వేతశ్రీ ని మదనపల్లె తాలూకా పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి తల్లిదండ్రులు సూర్యనారాయణ, సుజాత లకు అప్పగించారు. విద్యార్థినిని విచారించగా కళాశాలలో ఫీజులంటూ అందరి మధ్యలో నిలబెట్టడంతో తీవ్ర అవమానానికి గురయ్యానని, ఆ కాలేజ్ లో చదవనని చెబితే తల్లిదండ్రులు ఒప్పుకోవడం లేదని, ఎక్కువ ఒత్తిడికి లోనై ఇంటి నుంచి వెళ్లిపోవాలని నిశ్చయించుకుని ఇంటి నుంచి వెళ్లిపోయానంటూ సమాచారం. దీంతో సిఐ కళా వెంకటరమణ, ఎస్ఐ గాయత్రి లు విద్యార్థినికి కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

### ప్రజా సంక్షేమం ప్రభుత్వ బాధ్యత

# ప్రజాభిప్రాయం కోసమే

### ఇంటింటికి టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ రాజు



వైబిఎన్ పల్లెలో కరపత్రాలు ఇంటింటికి వెళ్లి అందజేస్తున్న జగన్మోహన్ రాజు

**రాజంపేట, జూలై6 ప్రభాతవార్త**

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు అని టిడిపి జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. ప్రజా సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. వైబియన్ పల్లిలో ఆదివారం ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపతాలను పంపిణీ చేశారు. ప్రజల బాగోగులు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు పేరుతో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు గురించి ప్రజల అభిప్రాయాలు తీసుకుని రాబోయే కాలంలో మరింత మెరుగైన పాలన సాధించేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్పందన లభిస్తుం దన్నారు. రాబోయే రోజుల్లో మరింత మెరుగైన పాలన అందించి ,2029 ఎన్నికల్లో మరోసారి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సుస్థిర పాలన ప్రజలకు అందించే దిశగా కుటుంబ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి రూరల్ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు దివాకర్ నాయుడు, బూత్ కన్వీనర్ బాసినేని సుబ్రహ్మణ్యం నాయుడు, యూనిట్ ఇంచార్జ్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ టిడిపి అధ్యక్షులు బాపనయ్య నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ టెక్కేస్మ మల్లికార్జున్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డియ్య నాయుడు, మేడికొండు రవి నాయుడు, దగ్గుపాటి వెంకటేశ్వర్ల నాయుడు, సర్పంచ్ హరి, ఉప సర్పంచ్ మల్లికార్జున నాయుడు, పోతుగుంట జయరాం నాయుడు, సన్నపనేని సుబ్బరాయుడు, నరసయ్య నాయుడు, సుబ్బయ్య నాయుడు, దేవరాజు నాయుడు, మేక నరసింహనాయుడు, కళాధర్, సురేంద్ర, పరుశురాం నాయుడు, ఎం శంకర్రాజు, వేణుగోపాల్ నాయుడు, రెడ్డయ్య, జయరామయ్య, తారక్, కొల్లపనేని వెంకటేశ్వర్లు,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మొహరం వేడుకలు

**పులివెందుల,జూలై 6 ,ప్రభాత వార్త**



హిందూ,ముస్లింలు,సమైక్యంగా జరుపుకునే మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే,మొహరం వేడుకలలో భాగంగా ఆదివారం పెద్ద సరిగేత్తు, పానకాలు, కార్యక్రమం నిర్వహించారు. పీర్ల దేవుళ్ళు చావిడి వద్దకు వందలాదిమంది భక్తులు డప్పు వాయిద్యాలు నడుమ, ఊరేగింపుగా వచ్చి పానకాలు సమర్పించి,చక్కెర బెల్లం తులాభారాలిచ్చి, చక్కెర చదివింపులు నిర్వహించి, మార్కులు తీర్చుకున్నారు. పులివెందుల మండలం పరిధిలో ఈ కొత్తపల్లి, నగరి గుట్ట నందు మొహరం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కొత్తపల్లి గ్రామంలో అందరూ కలిసికట్టుగా నిర్వహించుకునే ఒక పెద్ద పండగ అంటే మోహరం పండగే. అదేవిధంగా ఈ గ్రామంలో ఈ పండుగ రోజున ఏదైనా కోరికలు కోరుకుంటే మళ్ళీ వచ్చే ఏడాది కల్లా నెరవేరుతాయి అని పూర్తి నమ్మకం అందులో భాగంగానే పిల్లల పుట్టిన వారు ఇక్కడ మోహరం చివరి రోజు చదివింపులు చదివించి కోరికలు కోరుకుంటే తిరిగి వచ్చే సంవత్సరానికల్లా వారికి సంతానం కలుగుతున్నది అట్ల సంతానం కలిగిన వారు వారికి పుట్టిన బిడ్డను మొహరం పండగ చివరి రోజున అగ్నిగుండంలో ఆ పిల్లలను పండవేసి మొక్కులు తీర్చుకోవడం కొన్ని సంవత్సరాల నుంచి ఆనవాయితీగా వస్తోంది. వారం రోజులు పాటు ఎంతో అంగరంగ వైభవంగా ఈ మొహరం పండుగలు నిర్వహించుకోవడం గ్రామ ప్రజలంతా కలిసికట్టుగా ఈ వేడుకలు తిలకించేందుకు పెద్ద ఎత్తున హాజరవుతారు ఈ మొహరం పండగ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా డి.ఎస్.పి మురళి ఆదేశాల మేరకు సిఐల పర్యవేక్షణలో ఎస్ఐ నారాయణ తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

## అవివాహిత హత్య కేసులో నిందితుడు అరెస్ట్

### ఇచ్చిన డబ్బులు ఇమ్మనందుకే హత్యకు కారణం : డీఎస్పీ

**పులివెందుల జూలై6 ప్రభాతవార్త**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ మురళి నాయక్

పట్టణంలో సంచలనం సృష్టించిన అవివాహిత బోనాల హసీనా హత్య సంఘటనలో నిందితుడు దేవిరెడ్డి లిఖిత్ కుమార్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కి తరలిస్తున్నట్టు పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ తెలిపారు. ఆదివారం సాయంత్రం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 29 వ తేదీన బోనాల హసీనాను హత్య చేయడం జరిగిందని, రెండు రోజుల తర్వాత దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. అర్బన్ సిఐ చాంద్ భాషా, ఎస్సై నారాయణ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అర్బన్ సీఐ వేరే కేసు కోసం వెళ్ళడంతో ట్రాఫిక్ సిఐ హాజీ వల్లి విచారణ చేశారని ఈ విచారణలో హత్య జరిగిన హసీనా ఇంటి సమీపంలో అక్కడ ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా దేవిరెడ్డి లికిత్ కుమార్ రెడ్డి ను గుర్తించడం జరిగిందన్నారు. ఆదివారం ఉలిమెళ్ళ గ్రామానికి వెళ్ళే రింగ్ రోడ్డు నందు సిఐ హాజీవల్లి ,ఎస్సై సిబ్బందితో కలిసి లిలిత్ కుమార్ రెడ్డినీ అదుపులోకి తీసుకుని విచారణ చేయగా హసీనా వడ్డీలు వ్యాపారం చేస్తూ ఉండేదని దేవిరెడ్డి కరుణ కుమారికి డబ్బులు ఇవ్వడం జరిగిందని రెండు సంవత్సరాలు అవుతున్న డబ్బులు ఇవ్వకపోవడంతో డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో కరుణకుమారి కుమారుడు లిఖిత్ కుమార్ రెడ్డి ఈ నెల 29 వ తేదీన హసీనా ఇంటికి వెళ్ళి గొంతు మీద చేతి మీద కత్తితో పొడిచి హత్య చేసినట్టు ఆక్కడనుంచి ప్రామిసరి బాండ్ లు, బంగారు చైన్ గల బ్యాగ్ తీసుకెళ్లి శిల్పారామం వద్ద పెట్రోల్ వేసి దగ్ధం చేసినట్టు అంగీకరించారన్నారు. ఈ హత్య చెన్నకేశవ రెడ్డి సినిమాలో మాదిరిగా కాళ్లకు చేతులకు ప్లాస్టిక్ కవర్లు ధరించి హత్య నిందితుడు హత్య చేసినట్టు విచారణలో తేలింది అన్నారు. ఈ హత్యకు ప్రోత్సహించిన కరుణ కుమారి పై కూడా కేసు నమోదు చేశామని ఆమె ప్రస్తుతం పరారీలో ఉందని త్వరలో ఆరేస్టు చేస్తామన్నారు. లిఖిత్ కుమార్ రెడ్డినీ రిమాండ్ కోసం మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తామని డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ హాజీవల్లి, ఎస్సై నారాయణ ,హెడ్ కానిస్టేబుల్ వేణు గోపాల్ రెడ్డి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తలపులలో శీతల గిడ్డంగి పరిశీలన

### ఏసీ ఫుడ్ ప్రాసెసింగ్ సెక్రటరీ చిరంజీవి చౌరది

**పీలేరు జూలై 6 ప్రభాతవార్త :**

వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలు మామిడి సేకరణ ఒకటే కాకుండా సీజనల్ వారిగా పంటలు సేకరించాలని ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సెక్రటరీ చిరంజీవి చౌరది అన్నారు. పీలేరు మండలం తలపులలోని అన్నమయ్య రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసుకున్న ప్యాక్ హౌస్ను ఆదివారం ఆయన సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మామిడి టుబాకో, కొకోనా పంటలకు మాత్రమే రూ.550 కోట్లు ప్రోత్సాహక రాయితీలను రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఉత్పత్తిదారుల సంఘాలు మామిడి ఒకటే కాకుండా వేరుసెనగ, టమాట, ఇతర పంటలు: సేకరించి మార్కెటింగ్ చేస్తేనే బాబాల బాటలో పయనిస్తారని. అయన అన్నారు. మెరుగైన టర్నోవర్ సాధించాలంటే నిరంతర మార్కెటింగ్ ప్రక్రియ కొనసాగించాలని ఆయన సూచించారు. రైతుల ఆలోనల్లో మార్పు చేసుకుని నాన్యమైన పంట దిగుబడి వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటే అశించిన బాబాలు గడించవచ్చని ఆయన చెప్పారు. నూతన వ్యవసాయ పద్ధతులు, మార్కెట్ పెంచడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. అన్నమయ్య రైతు ఉత్పత్తుల సంఘంలో 750 మంది రైతులుండడం విశేషమని, 2027 నాటికి రూ.50 కోట్లు టర్నోవర్ చేయడానికి కృషి చేస్తే అందుకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సాయం అందించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాసన అధికారిణి. సుభాషిణి డివిజన్ అధికారి సుకుమార్రెడ్డి, అన్నమయ్య రైతు ఉత్పత్తుల సంఘం అధ్యక్షుడు జయబ్బానాయుడు, సురేంద్ర నాయుడు రామ్మోహన్నాయుడు, దినకర్రెడ్డి, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



గిడ్డంగిని పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న అధికారులు

# వాల్మీకిపురం 1980 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

## అరుణాచలం వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సులు

పీలేరు జూలై 6 ప్రభాతవార్త:

గురుపౌర్ణమి సందర్భంగా అరుణాచలం వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు పీలేరు ఆర్టీసీ డిపో మేనేజర్ బి. నిర్మల ఆదివారం తెలిపారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఈ నెల 10న పీలేరు నుంచి తిరువణ్ణామల్లె (అరుణాచలం )కు ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డీఎం అన్నారు. భక్తుల రద్దీని బట్టి ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులు నడుపుతామని తెలియజేశారు. దర్శనం తోపాటు గిరి ప్రదక్షిణకు అనువుగా బస్సులు నడుపుతున్నామని, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్ నెంబర్ 9441774743 సంప్రదించాలని కోరారు.

## జూలై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయండి



దువ్వూరు, జూలై 06, ప్రభాతవార్త:

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను త్రిప్పికొట్టాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయబ్ రసూల్ పిలుపునిచ్చారు. దువ్వూరు విద్యుత్ కార్యాలయం ఆవరణంలో సమ్మె కోసం ప్రత్యేకంగా ప్రచురించిన కరపత్రాలను వారు ఆదివారం నాడు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి బడా కంపెనీల యజమానులకు అనుకూలంగా చట్టాలను మారుస్తూ కార్మికుల శ్రమ దోపిడీని దోచుకుతినే విధంగా చట్టాలను మారుస్తున్నారని ఇది ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని అన్నారు. కార్మికులకు పోరాడే హక్కు లేకుండా చేసి ఉద్యమాలను లేకుండా చేయాలని కుట్రలను కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాల ద్వారా బి.జె.పి దాని విధానాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ఉద్యోగులు పాల్గొని సంఘీభావం తెలపాలని అన్నారు ఈ కార్యక్రమంలో మైదుకూరు డివిజన్ యూనియన్ సభ్యులు గుడిసె నరసింహులు, బి.వి కృష్ణారెడ్డి, శివరాం కృష్ణ, తాహిర్ బాషా, పోకల బ్రహ్మయ్య, గూడ రామకృష్ణారెడ్డి, కుమార్ బాబు, అల్తాఫ్ లు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

మైదుకూరు, జూలై 6,ప్రభాతవార్త,

స్థానిక నంద్యాల రోడ్డు కశెట్టి కళ్యాణ మండపంలో ఆదివారం 2004, 2005, సంవత్సర 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకో వాలన్న ఆలోచనతో గత వారం రోజుల నుంచే పూర్వ విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకొని ఈరోజు సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ కు విద్య బోధించిన గురువులకు మెమొంటోల్లు శాలువాలతో ఘనంగా సత్క రించారు. బాల్యంలో తాము చదువుకున్న పాఠశాలలో తీపి గుర్తులను గుర్తుతెచ్చుకొని సరదాగా నవ్వులతో ఒకరికొకరు ఆనందాలను పంచుకున్నారు. అప్పటి బాల్య స్నేహితుల తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఎక్కడికెక్కడో స్థిర పడిన పలువురు పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతగానో ఆనందాన్ని ఇచ్చిందని తమ తమ ఉపన్యాసాలలో పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో శ్రీ బాల శివ హై స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిద్దయ్య,ఓబయ్య, రామలక్ష్మమ్మ, తులసి, మాధవి,కుమారి,రాజ్యలక్ష్మి, పద్మావతి, ఈరమ్మ, ఓబన్న,రామకృష్ణ, సుబ్బరాయుడు, వీరభద్రుడు, నరసింహ, విక్టర్, సిద్దేశ్వర్, రాము, పాల్గొని తమ అమూల్యమైన ప్రసంగాలతో విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో 2004,2005, పదవ తరగతి పూర్వ విద్యార్థులు వేదికపై ఒకరికొకరు వారు చేస్తున్న విషయాలపై ఒకరికొకరు పంచుకున్నారు.



## ఎన్జీవో సంఘం అధ్యక్షునిగా నరసింహారెడ్డి ఎన్నిక

బద్వేల్ అర్బన్, జులై 6, ప్రభాతవార్త



బద్వేలు తాలూకా ఎన్జీవో సంఘం అధ్యక్షునిగా టి. నరసింహా రెడ్డి, కార్యదర్శి గా వి. శివరామి రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలోని ఎన్జీవోహంలో నిర్వహించిన బద్వేల్ తాలూకా యూనిట్ ఎన్నికలకు సంబంధించి జిల్లా నుండి ఎన్నికల అధికారిగా నిత్య పూజయ్య, సహాయ ఎన్నికల అధికారిగా నరసింహా రెడ్డి, పరిశీలకులుగా, డి. రవికుమార్, హాజరై పరిశీలించారు. అలాగే ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా, జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రసాద్ యాదవ్ లు పాల్గొన్నారు. ఎన్నికల అధికారి 16 స్థానాలకు ఒక్కక్క నామినేషన్ వేయడంతో పోటీ లేకుండా ఎన్నికల అధికారి 16 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా టి. నరసింహా రెడ్డి తో పాటు సహాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులుగా, శ్రీనివాస రెడ్డి, బి. మల్లిఖార్జున రావు, బి. యంగయ్య, కె. బాలుడు, కె. వెంకటమ్మ, హరి కృష్ణ, జాయింట్ సెక్రెటరీస్ గా టి .ఎన్ వి. కృష్ణ శర్మ, సి. బ్రాహ్మనంద రెడ్డి, పి. మధుసూదన్ రెడ్డి, కె. నారాయణ, లక్ష్మి నరసమ్మ, , కరీమున్‌ఆ ఆర్గనైజయింగ్ సెక్రెటరీ, వి. వెంకటేశ్వర్లు, కోశాధికారి, రమణయ్య, డి. ఈ. సి. మెంబెర్, కె. చిరంజీవి ఎన్నికైనట్టు ప్రకటించారు. ,ఈ కార్యవర్గం 3 సంవత్సరాలు కొనసాగుతుందని, నూతన కార్యవర్గానికి జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి, డి. రవికుమార్ శుభాకాంక్షలు తెలియచేశారు. జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు మాట్లాడుతూ, డి. ఏ., పి. ఆర్. సి, త్వరలో వస్తాయని తెలియ చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, శ్రీనివాసులు, బాల పుల్లయ్య, పద్మనాభం, పోలి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన జీవాలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

వేంపల్లి: జూలై 06 (ప్రభాత వార్త):

ఆదివారం ఉదయం పులివెందుల నియోజక వర్గం, వేంపల్లి మండలం లో కత్తులూరు, తాళ్ళపల్లి గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ కింద పడి 19 జీవాలు చనిపోయాయి, 12 జీవాలు తీవ్రంగా గాయపడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, పులివెందుల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. జీవాలు తాటిమాకుల పల్లె గ్రామానికి చెందిన గోనమాకుల పల్లె గంగులయ్య కు చెందినవి. గంగులయ్య పేదవాడు, దళితుడు.ట్రాక్టర్ పులివెందుల కు చెందిన ఆనంద్ ది, గంగులయ్యకు తగిన నష్ట పరిహారం అందేటట్లు చర్యలు తీసుకోవాలని తులసి రెడ్డి ఎస్పై తిరుపాల్ నాయక్ కు సూచించారు.



పీలేరు, జులై 6 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని వాల్మీకిపురంలో ఆదివారం ఉదయం వాల్మీకిపురం స్థానిక పివిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక జరిగింది. 1980 సంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులందరూ ఒక అపూర్వమైన పునర్మిలన సమావేశానికి హాజరై, తమ మధుర జ్ఞాపకాలతో ఆ ప్రాంగణాన్ని మార్మోగించారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన ఈ పూర్వ విద్యార్థులు తమ బాల్య స్మృతులను, ఆ రోజుల క్లాస్‌రూములు, టీచర్లు, ఆడిన ఆటలు, పాఠశాల పరిసరాల సందర్భాలను గుర్తు చేసుకుంటూ ఆనంద భరితంగా గడిపారు. నలభై అయిదు సంవత్సరాల తర్వాత అందరూ ఒక్క చోట కలవడం ఒక భావోద్వేగపూరిత సంఘటనగా మిగిలిపోయింది. ఈ బ్యాచ్‌కు చెందిన వారు ప్రస్తుతం జీవితంలో ప్రగతిని సాధించి, వివిధ రంగాల్లో తమ ప్రత్యేకతను చాటుకున్నారు. కొంతమంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నత ఉద్యోగాల్లో సేవలందిస్తుండగా, మరికొంతమంది ఉపాధ్యాయులు, వైద్యులు, వ్యాపారవేత్తలు, సేవా రంగాల్లో నిలువెత్తు ప్రతిష్ఠను సాధించారు. తమ పిల్లలను కూడా ఉన్నత విద్యలో స్థిరపరిచి, సమాజానికి మార్గదర్శకులుగా తీర్చిదిద్దారు. పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమంలో భాగంగా అందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఇది పాఠశాల స్మృతుల్లో మరొక చిరస్థాయిగా నిలిచిపోయే సంఘటనగా మారింది. ఈ కార్యక్రమంలో మాకం సుదర్శన్ (అప్పల్ల), కర్రె



పూర్వ విద్యార్థులు కలిసి సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

రఘురాం, రామిశెట్టి మనోహర్, డాక్టర్ జానం గంగిరెడ్డి, సుబ్రహ్మణ్యం(గొల్ల), చింతల విజయ్ రెడ్డి, మెంటా ప్రకాష్, మాజీ ఎంపీపీ మరియు కురబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వల్లిగట్ల వెంకటరమణ, వాల్మీకిపురం ఉపసర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి, ఇస్రో హరినాధ శర్మ, చెక్కవని సత్యనారాయణ, పద్మలత, శైలజ, శోభారాణి, విజయ, వేణి, శ్రీలక్ష్మి, సుజాత, విద్యావతి,తదితర ప్రముఖ పూర్వ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దారు. ఇలాంటి స్మృతుల సంధ్యలు, పాఠశాల జీవితం పట్ల గల మమకారాన్ని, జీవిత ప్రయాణానికి ఇచ్చిన బలాన్ని మరోసారి గుర్తు చేశాయి. ఈ మేల్కొలిపే సంఘటనకు హాజరైన ప్రతి ఒక్కరి మనసుల్లో గాఢంగా మిగిలిపోయిన రోజు ఇదే అనడం అతిశయోక్తి కాదు.

## వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆవుల మల్లికార్జున

మదనపల్లెక్రైమ్, జూలై 6 ప్రభాతవార్త.



వైఎస్సార్సీపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మదనపల్లి పట్టణానికి చెందిన ఆవుల మల్లికార్జున నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆవుల మల్లికార్జున మాట్లాడుతూ పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయి పదవి లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తనకు ఈ పదవి అప్పగించిన పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, వైకాపా జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్, ఎస్టీ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మీ, సీనియర్ నాయకులు వీఎస్ రెడ్డి, రఘునాథ్ రెడ్డిలకు సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పంగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని, ఎస్టీల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ఎస్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చి 2029లో వైఎస్ఆర్సిపి విజయానికి కృషి చేస్తానన్నారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుంటామని దీమా వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆవుల మల్లికార్జునకు పలువురు పార్టీ నాయకులు, పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా పురవీధుల్లో పీర్ల ఊరేగింపు



ముద్దనూరు.జూలై 06. ప్రభాతవార్త:

పట్టణంలో మొహరం మాసం ప్రారంభం నుంచి పీర్లను పీర్లచావిడిలో ఏర్పాటు చేసిన పీర్లను ఊరేగింపు కార్యక్రమాలు చేపట్టారు. పట్టణానికి చెందిన (ఫేమస్ బ్రదర్), అబ్దుల్ ఖాదర్ ఇంటి వద్ద నుండి స్వాములవారికి పాల షరాబాత్, పూల షాహరా లు చదివింపుల అనంతరం గుండం కాల్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొహరం సందర్భంగా ఆనవాయితీగా పీర్లను తీసుకొని గుండంలో ప్రవేశించడాన్ని ఆదివారం తెల్లవారుజామున మొహరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. పీర్లు ఏటికి పోవు కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు కుల మతాలకు అతీతంగా పీర్ల చావిడి దగ్గరికి చేరుకొని స్వాములవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కంచయ్య సుబ్బయ్య పీర్ల కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు,

## ఘనంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జి జయంతి వేడుకలు



నివాళులర్పిస్తున్న దృశ్యం

మదనపల్లె, జులై 6 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్‌మండల బిజెపి అధ్యక్షులు తరిగొండ వెంకటరమణరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జనసంఘ్ వ్యవస్థాపకులు శ్రీ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పులి నరేంద్రకుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బాలజ్యోతి, ఎస్‌టి సెల్ అధ్యక్షులు స్వామినాయక్, జనరల్ సెక్రటరీ గంధర్వరెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

### టిడిపి పరిశీలకులు మల్లికార్జునరెడ్డి



పరిశీలకులను సన్మానిస్తున్న దృశ్యం

మదనపల్లె, జులై 6 ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చాటాలని పరిశీలకులు మల్లికార్జునరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని 14వ వార్డులో టిడిపి నాయకులు నాగూర్‌వల్లి(సోయాప్‌శీన)ల ఆధ్వర్యంలో ఎన్నికల పరిశీలకులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 శాసనసభ ఎన్నికల తరహాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా విజయదుందబి మోగించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలు అనేక పథకాలు పొందారన్నారు. నిరుపేదల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చారన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పచ్చిపాల రామక్రిష్ణ, అంగడి కుమార్, లోకేష్, రాజేష్, వాసు, రవి. చలపతి, సుజాత, రత్నమ్మ, ఖాదర్‌బాషా, గౌతమి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్యామ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి..

కడప కార్పొరేషన్ జూన్ 6 ప్రభాతవార్త:

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశభక్తుడు గొప్ప, దార్శనీయకుడని బీజేవైఎం చాగలమర్రి ఓబులేసు అన్నారు. కడప బీజేపీ కార్యాలయంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి బీజేవైఎం చాగలమర్రి ఓబులేసు, బిజెపి నాయకులు నాగిరెడ్డి, ప్రభు, రమణ తదితరులు నివాళులర్పించారు.

## విద్యుత్‌షాక్ గురైన వ్యక్తికి తీవ్రగాయాలు

### ఏఈ నిర్లక్ష్యమే కారణం

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

మదనపల్లె, జులై 6 ప్రభాతవార్త :



పట్టణంలోని స్థానిక పటేల్‌రోడ్డు పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న విద్యుత్‌లైన్ మరమ్మత్తులు చేస్తుండగా కూలి వెంకటరమణకు విద్యుత్‌షాక్ తగిలి తీవ్ర గాయాలై ఆసుపత్రి పాలయ్యాడు. విద్యుత్ ఏఈ నిర్లక్ష్యంతోనే విద్యుత్‌షాక్‌కు గురై ఆసుపత్రి పాలైయ్యారని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇందుకు కారకులైన ఏఈపై కాకుండా కిందిస్థాయి ఉద్యోగులపై కేసు నమోదు చేశారని టౌన్ ఏఈపై పోలీసు కేసు నమోదు చేసి, విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు ఏఈపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సాంబశివ డిమాండ్ చేవారు. ఎల్‌సి, ఎల్‌ఐలు, ఏఈ క్యాడర్‌లో తీసుకోవాలని ఉన్నా అర్హత లేని కిందిస్థాయి సిబ్బందికి ఎల్‌సి తీసుకోవడంతో ఇలాంటి ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. ఇలాంటి సంఘటనలు విద్యుత్‌శాఖలో పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్‌శాఖ అధికారులపై ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు చేపట్టాలని సాంబశివ కోరారు.

## పశువైద్య కార్యాలయంలో కుక్కలకు టీకాలు



కుక్కలకు టీకాలు వేస్తున్న దృశ్యం

రామసముద్రం, జూన్ 6 ప్రభాతవార్త :

రామసముద్రం పశువైద్య కార్యాలయంలో డాక్టర్ పావని ఆధ్వర్యంలో ప్రపంచ జునోసిస్ దినోత్సవం నిర్వహించారు. పశువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల్లో రేబీస్ ఒకటని వివరించారు. అనంతరం పెంపుడు కుక్కలకు ఉచిత రాబీస్ టీకాలు వేశారు. డాక్టప్ పావని మాట్లాడుతూ జంతువల నుంచి సంక్రమించే 280వ్యాధుల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయడమే జునోసిస్ డే ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పావనితో పాటు పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుకి రెండు కళ్ళు



రాయచోటి, జూలై, 06 ప్రభాతవార్త

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచన మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. ఆదివారం రామాపురం కొత్తపేట వార్డుల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజల్లో ఉన్న భయం అశాంతి పోయి ఒక భరోసా ప్రశాంతత వచ్చింది అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రజలకు స్వేచ్ఛ ప్రశాంతత కలిగి మంచి ప్రభుత్వం వచ్చిందని ప్రజల నోట వినిపిస్తున్న మాట ఇదే అన్నారు ధాన్యం రైతులకు గత ప్రభుత్వం పెట్టిన 1600 కోట్ల బకాయిలను తెలుగుదేశం ప్రభుత్వం తీర్చిందన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుల బలరాం మల్లికార్జున తబ్రేస్ రోఫా రామాపురం నందుగుల తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పీర్ల పండుగ మహోత్సవం లో పాల్గొన్న మండిపల్లి

చిన్నమండెం జూలై 6 ప్రభాత వార్త:



మండలం లోని చిన్నమండెం టౌన్ లో జరుగుతున్న జరుగుతున్న పీర్ల పండుగ మహోత్సవానికి శనివారం రాత్రి ముఖ్య అతిధిగా టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి హాజరయి పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా మండిపల్లి మాట్లాడుతూ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సంతోషం గా ఉండాలని, హిందూ ముస్లిం సోదరులు కలిసికట్టుగా మొహర్రం పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నాడు నేడు అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి

లక్కిరెడ్డిపల్లి జూలై 06 ప్రభాత వార్త

లక్కిరెడ్డిపల్లి నాడు నేడు లో జరిగిన అవినీతి అక్రమాల పై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు అన్నారు ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఫేస్ 1 , ఫేస్ 2 ల లో మండల వ్యాప్తంగా జరిగిన నాడు నేడు పనులలో అవినీతి అక్రమాలు నాటి నాయకుల జోక్యం తో కొన్ని చోట్ల పనులు జరగకుండానే బిల్లులు మార్చుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రజాధనం దుర్వినియోగం పై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపి ఈ అవినీతిలో భాగస్వామ్యులైన వారి నుండి ప్రభుత్వ ధనాన్ని రికవరీ చేసి, ఈ అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయ కులు ఆంజనేయులు,జగన్‌బాబు, ఓబులేసు సుదర్శన్ హరి జగదీష్‌ను పాల్గొన్నారు.



## పెంపుడు కుక్కలకు రాబీస్ వ్యాధి టీకాలు ఉత్తమం

తంబళ్లపల్లె జూలై 6 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె పరిధిలోని పెంపుడు కుక్కలకు రాబీస్ వ్యాధి టీకాలు వేయించడం ఉత్తమమని మండల పశువైద్యాధికారి విక్రమ్ రెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాల నందు ప్రపంచ జంతు సంక్రమిత వ్యాధుల(జూనోసిస్) దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 35 పెంపుడు కుక్కలకు ఉచితంగా రాబీస్ వ్యాధి టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ పెంపుడు కుక్కల వలన వాటి యజమానులకు జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులు, ముఖ్యంగా రాబీస్ వ్యాధి గురించి అవగాహన కల్పించారు. పెంపుడు జంతువులను విచ్చలవిడిగా బయట వదలరాదని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మొబైల్ వెటర్నరీ క్లినిక్ డాక్టర్ ఇందు, పశు వైద్య సహాయకులు కిరణ్, ప్రవీణ్ సిబ్బంది రమణ పెంపుడు జంతువుల యజమానులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

బద్వేల్ అర్బన్, జులై 6 , ప్రభాత వార్త

స్థానిక ఏ.పి పెన్షనర్స్ భవన్ లో ఇటీవల ప్రధానోపాధ్యాయులు గా పదోన్నతి పొందిన పి.డీ చింతల.నాగేశ్వర రావును మరియూ వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన ప్రవీణ్ కిరణ్ ను బద్వేలు నియోజక వర్గ వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రవీణ్ కిరణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యాయామ విద్యా ఉపాధ్యాయ పోస్టుల ఉన్నతీకరణ మరియూ పిడీ లకు పాఠశాల సహాయకులుగా ఇతర సబ్జెక్టుల వలే పేరు మార్పు మరియూ ప్రధానోపాధ్యాయ పోస్టులకు పదోన్నతుల సాధనలో. రాష్ట్ర సంఘం పూర్వధ్యక్షులు యాదయ్య కృషి చిరస్మరణీయమన్నారు. కార్యక్రమములో జిల్లా సంఘ మాజీ అధ్యక్షులు రమేష్ యాదవ్, బద్వేలు నియోజక వర్గం అధ్యక్షులు సీనియర్ పీడీ. సుబ్బారావు, మహబూబ్ బాషా, కొండయ్య, ప్రభాకర్, గుర్రయ్య,వెంకటరమణ, పీరాన్ సాహెబ్, మల్లికార్జున, సుమన్, జిలానీ బాషా,రవి చంద్రుడు, ఓబయ్య, రవికుమార్ తదితర ఏడు మండలాల వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహరం పండుగ

పీలేరు జూలై 6 ప్రభాతవార్త:

పీలేరు నియోజకవర్గ పరిధిలోని పీలేరు మండలం బోడుమల్లువారిపల్లె పంచాయతీ లో ముస్లిం మైనార్టీల ఆధ్వర్యం లో ముతవల్లిలా ఆధ్వర్యంలో బోడుమల్లవారిపల్లెలో ఘనంగా పీర్ల పండగ మొహరంను ఘనంగా జరుపుకున్నట్లు స్థానిక ముస్లిం మైనారిటీ పెద్దలు తదితరులు తెలిపారు. ప్రతి ఏడాది ఆషాడ మాసంలో జరిగే ముస్లింలకు ముఖ్యమైన పండుగ సాంప్రదాయబద్ధంగా హిందువు ముస్లిములు కలిసి ఘనంగా జరుపుకునే పండుగ పీర్ల పండుగనని వారు తెలిపారు అదేవిధంగా గ్రామంలో పట్టణములు పీర్లను ఊరేగించి సంబరాలు జరుపుకుంటున్నట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా హిందూ ముస్లింలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధికార ప్రతినిధిగా చక్రధర్

పీలేరు జూలై 6 ప్రభాతవార్త :

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా పీలేరుకు చెందిన సుంకర చక్రధర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఆయనకు ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా సుంకర చక్రధర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయిలో కీలక పదవి కట్టబెట్టిన మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కి, జిల్లా అధ్యక్షులు ఆకెపాటి అమరనాథ్ రెడ్డికి, రాష్ట్ర ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ హరిప్రసాద్ రెడ్డికి వైఎస్ఆర్ విద్యార్థి భాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంట చైతన్యలకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. గ్రామ స్థాయి నుండి విద్యార్థి విభాగ కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాలను జనాలలోకి తీసుకెళ్లి, రాజీలేని పోరాటాలు చేస్తామని తెలిపారు.

## మహా ధర్నాను జయప్రదం చేయండి


రాజంపేట,జూలై 6 ప్రభాత వార్త



రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యారంగ సమస్యల పరిష్కరించాలని జూలై 10వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడియస్‌యు)జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం నాడు రాజంపేట పట్టణంలోనే ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహంలో గోడపత్రాల ఆవిష్కరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయినా విద్యారంగ సమస్యలు అపరిస్కృతంగానే మిగిలి ఉన్నాయన్నారు. రాష్ట్రంలో పాఠశాల విలీన ప్రక్రియ వలన వేలాది పాఠశాలలో మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6,400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. జీవో నెంబర్ 77వలన పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థులు పీజీ విద్యకు దూరమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, బబ్లు, కిషోర్, తరుణ్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## సమర్థ నారాయణ స్వామి గ్రామోత్సవం

ప్రొద్దుటూరు అర్బన్, జులై 6, ప్రభాతవార్త :



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో వున్న శ్రీ సమర్థ సద్గురు నారాయణ స్వామి వారి 35వ ఆరాధనోత్సవాలలో భాగంగా ఆదివారం గ్రామోత్సవం నిర్వహించారు. ముందుగా తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆశ్రమాధిపతి గోపాలస్వామి ఆధ్వర్యంలో ప్రాత:కాలం నుండి స్వామి వారి చిత్రపటానికి విశేష అభిషేకాలు, పుష్పాలంకరణ, పూజలు నిర్వహించడంతో పాటు గ్రామోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించటంతో పాటు అన్న ప్రసాదం స్వీకరించారు.

## లారి కారు డీ వ్యక్తి మృతి

చిన్నమండెం జూలై 6 ప్రభాత వార్త:

మండలంలోని వందాడి గ్రామం తూర్పుపల్లి క్రాస్ రోడ్ వద్ద మదనపల్లి రాయచోటి ప్రధాన రహదారిలో ఆదివారం సాయంత్రం కారు లారీ ఢీకొని ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రాయచోటి కి చెందిన భాగ్యలక్ష్మీ బోర్ వెల్ కంపెనీ యజమాని అబ్బవరం శేఖర్ రెడ్డి (47) అక్కడి కక్కడే కారులో చిక్కుకుపోయి తల నుజ్జు అయి మృతి చెందాడు. లారీ బెంగళూరు వైపు వెళ్తుండగా కారు రాయచోటి వైపు వెళుతుంది. పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయచోటికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్ ఐ సుధాకర్ తెలిపారు.

## శేషప్ప తోట రెసిడెన్స్ అసోసియేషన్ సమావేశం

మదనపల్లి జులై 6 ప్రభాతవార్త

పట్టణంలోని శేషప్ప తోట రెసిడెన్షియల్ అసోసియేషన్ సమావేశం ఆదివారం మయూరి కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ సమావేశానికి వైస్ చైర్మన్ జింక వెంకట చలపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేషప్ప తోటలోని సభ్యులు మునిసిపల్ వైస్ చైర్మన్ జింక వెంకట చలపతి కి విన్నవించారు. ఈ సమస్యలపై వైస్ చైర్మన్ స్పందిస్తూ మునిసిపల్ కౌన్సిల్ మీట్ లో చైర్మన్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న

# కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలి

**బద్వేల్ అర్బన్, జులై 6, ప్రభాతవార్త**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 9వ తేదిన నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదంపై ఆదివారం మున్సిపల్ కార్మికుల గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ స్వతంత్ర పూర్వం బ్రిటిష్ వారితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలను విరమించుకోవాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఆప్కాస్ సంస్థను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించే చర్యలను విడనాడాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని తదితర డిమాండ్లు చేశారు. రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా అంగీకరించిన ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కై జాతీయ కార్మిక సంఘాలు జూలై 9వ తేదీన నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో



మున్సిపల్ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రబాబు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పి.శ్యామ్ ప్రవీణ్,డి. నాగేంద్రబాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు డి.హరి, కోశాధికారి కె.శివకుమార్, ఉపాధ్యక్షులు జి.శ్రీనివాసులు, డి.దేవమ్మ, కార్యదర్శులు సత్యరాజు,యన్.పాలయ్య కమిటీ సభ్యులు పి.పెంచల వరప్రసాద్, టి.కిరణ్,ఐ. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ రాజారెడ్డి మృతికి నివాళు



**రాయచోటి జూలై 06 ప్రభాతవార్త**

రాయచోటి మాజీ ఎంపిపి రాజారెడ్డి మృతికి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి నివాళులర్పించారు. ఆదివారం ఉదయం రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్‌కాలనీ నందున్న నివాసంలో రాజారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించారు. అతని మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. డీసీసీబీ మాజీ డైరెక్టర్ సేట్ వెంకట్రామిరెడ్డి, బిసి నాయకుడు చిన్న సంజీవయ్య తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల కోసం పాటుపడతాం



**కడప కార్పొరేషన్, జూన్ 6 ప్రభాతవార్త:**

ఆదివారం కడప నగరంలో నూతనంగా బహుజన టీచర్స్ యూనియన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (బిటియు ఏపీ) ఏర్పాటు సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షునిగా మేకల శివార్జున, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సి. సుదర్శన్ బాబు, రాష్ట్ర కోశాధికారిగా ఏ. రాజబాబును ఏకగ్రీవంగా ఉపాధ్యాయులు ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యదర్శులుగా ఎం. గంగరాజు, కె.గంగాధర్, ఎం. శ్రీదేవి, ప్రేమ సాగర్, నిత్య ప్రభాకర్ లను ఏకగ్రీవంగా ఉపాధ్యాయులు ఎన్నుకున్నారు. వైయస్సార్ కడప జిల్లా కమిటీకి సంబంధించి జిల్లా అధ్యక్షునిగా మేండ్రగుత్తి గంగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బేరి మోహన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా కట్టా గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వల్లభాయి సురేంద్ర లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మేకల శివార్జున మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం బిటియు ఏపీ రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కార కోసం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తామని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమీర్ భాష, విక్టర్ సుబ్బరాయుడు, సుభాష్ బాబు, నరసింహ, డి శ్రీనివాసులు, జయరాజు, శ్రీరాములు జయరాముడు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రావు ఆశయాలను కొనసాగించాలి




**కడప కార్పొరేషన్ జూన్ 6 ప్రభాతవార్త:**

యస్సీ, ఎస్టీల చైతన్య వేదిక సభ ఈనెల 30 తేదీన జరగబోతుందని ముస్లిం సమైక్యా వేదిక రాష్ట్ర అధ్యక్షులు, సంఘ సేవకులు సయ్యద్ సల్లావుద్దీన్ అన్నారు. ఆదివారం కడప డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహం ఎదుట కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం సల్లావుద్దీన్ మాట్లాడుతూ దేశంలో, రాష్టంలో బడుగు బడుగు బలహీన వర్గాల వారిపై దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టే స్థితిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం లు లేవని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు చేసింది ఏమి లేదన్నారు. యస్సీ, ఎస్టీల కార్పొరేషన్ లకు నిధులు కేటాయించలేదన్నారు. ఈనెల 30,వ తేదీన జరగబోయే యస్సీ, ఎస్టీల చైతన్య వేదిక సభలో జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీలు పాల్గొన్నారు అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్,యన్ రాజా, ఎదురురు బాబు, కలమిట్ట విలియం, సుబ్బారావు, దళిత భూసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు పేద్దులపల్లి ఓబులపతి, దళిత మిత్రమా అధ్యక్షులు కైపు రామాంజినేయులు, పిఎస్‌యు స్టూడెంట్ రాష్ట్ర కార్యదర్శి కొడవటికంటి నాగరాజు, యస్సీ సంక్షేమసంఘం నాయకులు, సుబ్బరాయుడు, కనకరాజు, వెంకటసుబ్బయ్య, కృష్ణయ్య, కుమార్, గంగాధర్, సురేష్, రామకృష్ణ, పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్టాభివృద్ధి

**రామాపురం జులై 06 ప్రభాతవార్త:**

రాష్ట్రంలోనీ అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించే దిశలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడని కసిరెడ్డిగారిపల్లి గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు తిమ్మారెడ్డి సుధాకర్ ధనుంజయ, నాగరాజు రాజనాయక్ ,ధర్మయ్య లు అన్నారు. మండలంలోని కసిరెడ్డి గారి పల్లి లోని సూర్యనారాయణపురం రాచపల్లి చిట్లూరు గ్రామాల్లో ఆదివారం టిడిపి నాయకులు ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నీ అర్హులకే అందేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కుటుంబంలో ఎం తమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికివందనం పథకాన్ని అందించిన ఘనత చంద్రబాబు నాయుడు కు దక్కుతుందన్నారు. త్వరలో మహిళలకు ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు సౌకర్యం రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలను త్వరలో అందించనున్నట్లు వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నరహరి వెంకటరమణ గంగయ్య, ఎల్లయ్య సుబ్బరాయుడు, వెంకటయ్య వెంకటేశులు, తది తరులు పాల్గొన్నారు.



## తొలి ఏకాదశికి వెంకటేశ్వరస్వామి సన్నిధిలో పూజలు

**రైల్వేకోడూరు రూరల్ జూన్ 6 ప్రభాతవార్త:**




పట్టణంలోని తొలి ఏకాదశిని పురస్కరించుకొని స్థానిక ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కే శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి ఏకాదశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించినామని వారు తెలిపారు. ముఖ్యంగా రైతులందరికీ మేలు జరిగే విధంగా స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా కలగాలని వారు స్వామిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బండ ఆత్మకూరు సుదర్శన శర్మ, పట్టణ అధ్యక్షుడు రమేష్ మండల నాగేంద్ర తోపాటు వైసీపీకి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా జగజ్జీవన్ రావు 39వ వర్ధంతి

**రైల్వేకోడూరు రూరల్ జూన్ 6 ప్రభాతవార్త:**

పట్టణంలోని వైసిపి కార్యాలయం నందు బాబు జగ్జీవన్ రావ్ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే కే శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి లు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగజ్జీవన్ రావు ఆశయాలుకు కట్టుబడి యువత పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి చెందిన ఉపసర్పంచ్ తోట శివ సాయి, రామిరెడ్డి ద్వజా రెడ్డి యూత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహరం వేడుకలు



**రైల్వేకోడూరు రూరల్ జూన్ 6 ప్రభాతవార్త:**

మండలంలోని రెడ్డివారి పల్లె, కే బుడుగుద్దుపల్లి రాఘవరాజపురం గ్రామాలలో ఘనంగా మొహరం వేడుకలను నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున రెడ్డివారిపల్లి నుండి వచ్చిన పీర్లు, బుడుగుంటపల్లి నుంచి వచ్చిన పీర్లు టోల్గేట్ గాంధీ బొమ్మ వద్ద రెండు గ్రామాల వారు ఊరేగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్ల ఊరేగింపుతో గ్రామాల్లోకి వెళ్లి ఉండం చిన్న పెద్ద మహిళలు అని తేడా లేకుండా అందరూ మొక్కుబడిగా అగ్నిగుండ ప్రవేశాన్ని నిర్వహిస్తారు. అయితే మహమ్మద్ ప్రవక్త సూచించిన బోధనలను దృష్టిలో ఉంచుకుని ముస్లిలు కులమతాలకు అతీతంగా పీర్ల పండుగతో పాటు మొహరం వేడుకలను కూడా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ నాయకులు పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

## భార్య కాపురానికి రాలేదని వ్యక్తి ఆత్మహత్య

**గాలివీడు, జులై 6(ప్రభాతవార్త):**



భార్య కాపురానికి రాలేదని తుపాకుల గోపాల్(37) ఇంట్లో ఉరి వేసుకుని ఆత మ్హత్య చేసుకున్న సంఘటన మం దలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రామకృష్ణ కథనం మే రకు అరవీడు గ్రామం మలసానివాండ్లపల్లెకు చెందిన తు పాకుల వెంకటరమణ, రమణమ్మ దంపతుల కుమారుడు మృతుడు గోపాల్ మద్యానికి బానిసా భార్య రమణమ్మ, నలుగురు సంతానాన్ని నిర్లక్ష్యం చేయడంతో భార్య మూ డు నెలల క్రితం పుట్టింటికి వెళ్లింది. దీంతో మనస్తాపం చెందిన గోపాల్ తన భార్య తిరిగి కాపురానికి రాదేమోనన్న సందేహంతో ఆది వారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా మృతుడు తల్లి రమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పో లీసులు తెలిపారు.

## జల్దితో ముగిసిన మొహర్రం

**గాలివీడు, జులై 6(ప్రభాతవార్త):**



హిందూ ముస్లిం సోదరులు సమైక్యంగా జరుపుకునే మొహర్రం పండుగ ఆదివారం జల్ది కార్యక్రమంతో ఘనంగా ముగిసింది. ఆషాడ మాసం ప్రారంభం నెల వంక దర్శనంతో మొదలైన మొహర్రం పండుగ గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్ర, శని, ఆదివారాల్లో పీర్లచావిడిల ఎదుట అగ్నిగుండాలు ఏర్పాటు చేసి అగ్నిగుండంలో కట్టెలు, కొబ్బెర వంటి వస్తువులను అగ్నికి ఆహుతి ఇచ్చారు. బోరెడ్డిగారిపల్లె, గుంటికాడపల్లి, అరవీడులలో మొహర్రం పండుగను నిర్వహించారు. పదవ రోజు సాయంత్రం గుంటికాడపల్లి, బోరెడ్డిగారిపల్లి పీర్ల కలయికతో జల్ది కార్యక్రమంతో పీర్ల పండుగ ముగిసింది.

## ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**ముద్దనూరు, జూలై 06, ప్రభాతవార్త:**



తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం నాడు మండల పరిధిలోని శివాలయాలు, కొర్రపాడు గ్రామంలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి, స్థానిక పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆలయాలలో భక్తులు ఉదయం నుంచే ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని భక్తితో , శ్రద్ధలతో దర్శించుకుని పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ అర్చకులు స్వామివారికి పంచామృత అభిషేకాలతో పూజా కార్యక్రమాలు చేపట్టి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి



**పోరుమామిళ్ల రూరల్, జూలై 6ప్రభాతవార్త:**

డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా పోరుమామిళ్లలో మండల అధ్యక్షుడు నారిసెట్టి నాగేంద్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓ బి సి మోర్చా రమణాచారి అసెంబ్లీ కో కన్వీనర్ పందరి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నాగేంద్ర మాట్లాడుతూ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆకృత్యాలు దేశానికి చేస్తున్న అనర్థాలు సహించలేక కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా భారతీయ జనసంఘ పార్టీని స్థాపించారని, దేశ హితాన్ని కోరుకునే వారిని దేశ ఔన్నత్యాన్ని కాపాడాలను కునే వారిని దేశభక్తి కలిగి నాయకులు అందర్నీ కలుపుకొని పార్టీని ముందుకు కొనసాగించారు. అంత గొప్ప మహనీయుడు స్థాపించిన జన సంగ్ పార్టీయే రూపాంతరం చెంది భారతీయ జనతా పార్టీగా వెలుగొందుతూ దేశంలో 80 శాతం రాష్ట్రాల్లో బిజెపి పాలిత రాష్ట్రాలుగా మార్చి ప్రజలకు సేవలు అందిస్తున్న గొప్ప పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దూల శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పోకల బ్రహ్మయ్య, మండల ఉపాధ్యక్షుడు కందుకూరి చెన్నయ్య, మాజీ మండల ప్రధాన కార్యదర్శి వంకదారి జయరాం, జనసేన నాయకులు తమ్మిశెట్టి రమణయ్య, బొల్లు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమద్భగవద్గీతపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



**సిద్ధవటం జూలై 6 ప్రభాతవార్త**

సిద్ధవటం మండలం మాధవరం1 గ్రామంలో వెలసిన శ్రీ భద్రావతి భావనా రాయణ స్వామి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా శ్రీమద్ భగవద్గీత 12వ అధ్యాయం భక్తి యోగంపై విద్యార్థిని,విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను సిద్ధవటం ఏఎస్ఐ సుబ్బరామచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో దాదాపు 50 మందికి పైగా విద్యార్థులు, విద్యార్థినులు హాజరయ్యారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమా ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సుబ్బరామచంద్ర మాట్లాడుతూ శ్రీమద్ భగవద్గీతను మారుమూల గ్రామానికి విస్తరింపజేయాలని తొలి ఏకాదశి రోజునే ఈ పోటీలను నిర్వహించామన్నారు. అనంతరం భక్తులచే విష్ణు సహస్రనామ సామూహిక పారాయణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో శ్రీమద్ భగవద్గీత ఆధ్యాత్మికవేత్త సుబ్బారెడ్డి, విష్ణు శాస్త్ర నామ పారాయణ సంఘం సభ్యులు రాఘవేంద్ర,ఆధ్యాత్మిక భక్తుడు చంద్రశేఖర్, రిటైర్డ్ తహసిల్దార్ జయన్న, ఉపాధ్యాయురాలు రూప, కడపకు చెందిన ఆర్య వైశ్య వాసవి వృద్ధాశ్రమం నుంచి, ఆలయం నుంచి కడప ఆకుల వీధి రామాలయం నుంచి భక్తులు, స్థానిక ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ 39 వ వర్ధంతి



**ఎడ్యుకేషన్ జూలై 6 ప్రభాతవార్త :**

బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 39 వ వర్ధంతి సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ ఆధ్వర్యంలో కడప నగరంలోని బాబు జగ్జీవన్ రామ్ సర్కిల్ నందు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ.బాబు జగ్జీవన్ రామ్ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు,భారత తొలి ఉప ప్రధాని,సమసమాజ స్థాపనకు కృషి చేసిన కృషీవలుడు అని వారు కొనియాడారు, రాజ్యాంగం అమలు కోసం చట్ట సభల్లో పోరాటం చేశారని,బడుగు బలహీవర్గాలకు అభివృద్ధి కోసం రాజ్యాంగంలో కల్పించిన హక్కుల అమలుకోసం కృషి చేశారు. సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మన భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఆశయ సాధనకు కృషి చెయ్యాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు, కనకరాజు, ఆది పాల్గొన్నారు.

## బాబు జగజీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

**పులివెందుల జూలై 6,ప్రభాత వార్త**

బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి బాబు జగజీవన్ రామ్ 39 వ వర్ధంతి వేడుకలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పులివెందుల లో పాత ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి బాబు జగజీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర రైల్వే శాఖ,కార్మిక శాఖ ,రవాణా శాఖ మంత్రిగా , ఉప ప్రధానిగా పని చేశారనీ 50 సంవత్సరాలు పార్లమెంట్ సభ్యునిగా ఉంటూ బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేశారన్నారు.కార్మిక చట్టాలను కూడా తీసుకొచ్చిన నాయకులు అని ఓటమి లేకుండా తిరుగులేని నాయకునిగా ఎదిగారన్నారు. ప్రతి ఒక్కరూ బాబు జగజీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకుని ప్రజా సేవ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్. గోటూరు చిన్నప్ప, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్ రెడ్డి.నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రసూల్ ,వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీరాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శికొళ్ళ భాస్కర్, పులివెందుల మున్సిపల్ కౌన్సిలర్లు కోడి రమణ, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమోళి, నాగభూషణం డేనియల్, కౌన్సిలర్ ఖాదర్, బాల అశ్విత్ రెడ్డి,అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ ప్రసాద్. వైస్సార్సీపీ తాలూకా అధ్యక్షులు అగ్రహారం రవి, పులివెందుల వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తాలూకా దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్, వైఎస్ఆర్సిపి నాయకులు సూరి, కృష్ణ మూర్తి,అంజి, వీరయ్య. సోపాల వీర జహంగీర్. హరి. కనక. వెంకటసుబ్బయ్య వెంకటస్వామి, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## జులై 10న విద్యారంగ సమస్యలపై మహా ధర్నా

**ఎడ్యుకేషన్ జులై 6 ప్రభాతవార్త :**



రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యారంగ సమస్యల పరిష్కరించాలని జూలై 10వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ నందు జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న పిలుపునిచ్చారు.ఆదివారం కడప నగరంలో సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో గోడ పత్రికలు ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయింది విద్యారంగ సమస్యలు అపరిష్కృతంగానే మిగిలి ఉన్నాయి. రాష్ట్రంలో పాఠశాల విలీన ప్రక్రియ వలన వేలాది పాఠశాలలో మూతపడుతున్నాయి రాష్ట్రవ్యాప్తంగా 6,400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. జీవో నెంబర్ 77వలన పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థులు పీజీ విద్యకు దూరమవుతున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి జూలై 7న అన్ని జిల్లా కేంద్రాల్లో, జూలై 10న విజయవాడలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా నగర నాయకులు యశ్వంత్, రమణ, నరేష్, రాజేష్, చంద్రశేఖర్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పిపిపి విధానం సరికాదు

**నిమ్మనపల్లి జూలై 6 ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ౼4 విధానాన్ని మెడికల్ కాలేజీ లపై జరుగుతున్న కుట్రను విద్యార్థులపై అమానుష ఘటనలను నిరసిస్తూ.. కూటమి ప్రభుత్వం పై ధ్వజం 40ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు అందుకే ఎవరికీ అనుమానం రాని రీతిలో దానికో కొత్త పేరు కూడా పెట్టారు పీపీపీ విధానం అంటూ కొత్త పాట పాడడం ప్రారంభించారు ఈ పీపీపీ విధానం వైద్య కళాశాలల్లో అమలు చేయడం వలన కొన్ని వందల మంది మెరిట్ విద్యార్థులకు ఎంబిబిఎస్ విద్య దూరమోతుంది. కూటమి ప్రభుత్వంలో కీలక నేతగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెడికల్ కళాశాలను 100 ప్రభుత్వ కళాశాలలుగా కొనసాగిస్తామని తొలుత విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది. తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారాయణ మెడికల్ కళాశాల వంటి ప్రైవేటు విద్యాసంస్థలకు దోచి పెట్టేందుకే పీపీపీ విధానాన్ని తీసుకువచ్చారన్న వాస్తవం అందరికీ తెలిసిందే ఫలితంగా వైద్య కళాశాలలు పూర్తిగా కార్పొరేట్ శక్తుల పరమై రాష్ట్రంలో పేద మెరిట్ విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్య కలగానే మిగిలిపోతుంది. రాష్ట్ర విద్యార్థి విభాగం జాయింట్ సెక్రటరీ హేమంత్ కుమార్, ప్రశాంత్ నిమ్మనపల్లె మండల విద్యార్థి సంఘం నాయకుడు, ఖాదర్, బాబి, రెడ్డి ప్రశాంత్, రేవంత్,భాను, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మొహరం వేడుకలు



**రామసముద్రం జూన్ 6 ప్రభాతవార్త**

మండలం లో ని తిరుమలరెడ్డిపల్లె, దిగువపేట, ఆర్ నడింపల్లె, ఎగువపేటలలో గత పది రోజులుగా జరుగుతున్న మొహరం వేడుకలు ఆదివారం ముగిసాయి. ఆదివారం వేకువ జామున హుస్సేన్ హుస్సేన్ బాబయ్యలకు గంధపు పీర్ల కు హిందూ ముస్లిం సోదరులు మహిళలు భక్తి శ్రద్ధలతో పానకం కుండలు మోసి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రతి ఏడాది జూన్,జులై నెలలో మొహరం వేడుకలు కొన్ని వందల సంవత్సరాలుగా ఆనవాయితీగ జరుపుకునే పండుగ ఈ మొహరం కులమతాల అతీతంగా జరుపుకునే పండుగ. శనివారం రాత్రి ఆదివారం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండలకేంద్రం లో పురవీదుల్లో నాలుగు బాబయ్యలు బజారు వీదులు గుండా దిగువ పేట లో ఉన్న మైదానం వరకు వెళ్లి మూడు బాబయ్య లు ఘనంగా మిలాకత్ నిర్వహించారు. ఈవేడుకలు తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొహరం వేడుకలకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై డి. రమేష్ బాబు పోలీస్ సిబ్బంది బందొబస్త్ నిర్వహించారు.మొహరం వేడుకలు తిలకించిడానికి వచ్చిన భక్తులకు నడింపల్లె గ్రామానికి చెందిన మన్ ఫీర్ సయ్యద్ గౌస్ ఫీర్ (బాబు )కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు.

## మిట్స్ కు త్రిబుల్ ఎ రేటింగ్



**కురబలకోట జులై 6 ప్రభాతవార్త**

మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి కు జాతీయ స్థాయి లో టాప్ 20 కళాశాలగా ఏ.ఏ.ఏ (AAA) రేటింగ్ లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్ అన్నారు. జాతీయ స్థాయిలో యెన్.పీ.టి.ఈ.ఎల్ వారు ఆన్లైన్ లో జనవరి ఏప్రిల్ 2025 సెషన్ లో నిర్వహించిన పరీక్షలలో కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు మొత్తం 7108 సర్టిఫికెట్ కోర్సెస్ కు హాజరు కాగా అందులో 5747 ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి లో యెన్.పీ. టీ. ఈ. ఎల్ సర్టిఫికెట్ ను పొందడమే కాక, 200 మందికి గోల్డ్ రేటింగ్, సిల్వర్ 1191 మరియు ఎలైట్ 2419 కి లభించిందని అంతే కాకుండా కళాశాలకు తితితి రేటింగ్ తో పాటు టాప్ 20 లో మిట్స్ కళాశాల 13 వ ర్యాంక్ గా గుర్తింపు ను అందించినట్లు ఆయన అన్నారు. చెన్నై లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (ఐఐటీ మద్రాస్) లో జరిగిన అవార్డు ల కార్యక్రమం లో అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఆర్. పృథివీరాజన్ అవార్డు అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అన్నారు. కళాశాల కు యెన్.పీ. టీ. ఈ. ఎల్ వారు అందించిన ఈ గుర్తింపుకు కృషి చేసిన విద్యార్థులు మరియు అధ్యాపకులు చేసిన కృషికి కలశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్ విజయభాస్కర్ చౌదరి మరియు మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల విద్యార్థులు మరియు అధ్యాపకులు కు కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎస్ఆర్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిన్న ఎల్లప్ప

**పీలేరు జులై 6 ప్రభాతవార్త:**



వైయస్సార్ టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిన్న ఎల్లప్పను ఆ పార్టీ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఆదివారం ఆయన పీలేరులో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం పార్టీ అభివృద్ధితో పాటు కార్మిక, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వారికి అండగా ఉంటూ రాజీలేని పోరాటాలు చేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు మాజీ శాసనసభ్యులు వర్యులు చింతల రామచంద్రారెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. సందర్భంగా రాష్ట్ర వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యదర్శిగా నియమితులైన చిన్న ఎల్లప్ప మాట్లాడుతూ కార్మిక వర్గానికి తోడుగా వుంటూ వారిసమస్యల పై ఎలాంటి రాజీలేని పోరాటాలు సాగిస్తూ వారికి న్యాయం జరిగేదాకా తన ఉద్యమాల్ని నడుపుతానని చెప్పారు. ముఖ్యంగా అంగన్వాడీ, ఆశ, గ్రామపంచాయితీ, ఆటో, హమాలీ, ఎద్దుల బండ్లు కార్మికులకు అండగావుంటూ వారిశ్రేయస్సే ప్రధానంగా పని చేస్తానని తెలియజేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్టానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయ్యేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

